సెప్టెంబర్ 27 భారత్ బంద్ ఎందుకు జరుగుతున్నది?

రవాణా రంగ కార్మికుల కర్తవ్యం ఏమిటి?

మిత్రులారా,

సెప్టెంబర్ 27 2021 భారత్ బంద్ జరుగుతున్నది. 400కు పైగా రైతు సంఘాలు ఐక్య కార్యాచరణ గా ఏర్పడి బంద్ కు పిలుపునిచ్చాయి. కేంద్ర కార్మిక సంఘాలు, జాతీయ స్థాయి స్వతంత్ర ఫెడరేషన్లు బందుకు మద్దతును తెలియజేశాయి. అనేక ఇతర ప్రజా సంఘాలు కూడా బందుకు మద్దతును తెలియజేశాయి.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాల రద్దు డిమాండ్ తో గత సంవత్సర కాలంగా రైతు సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ వ్యవసాయ చట్టాలు రైతులకు ఉరితాడు లాంటివి. వ్యవసాయాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడమే వీటి లక్ష్యం. 2019 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మోటారు వాహనాల చట్ట సవరణ చేసింది. ఒకటి, రెండు వాహనాలు ఉన్న చిన్న, చిన్న యజమానులను (ఆటో, టాక్సీ, లారీ, ప్రైవేట్ బస్సు) రంగం నుంచి తొలగించి మొత్తం రవాణా రంగాన్ని స్వదేశీ, విదేశీ భారీ సంస్థలకు అప్పగించడం కోసం మాత్రమే ఈ సవరణ తెచ్చింది. అందుకే పెనాల్టీలు భారీగా పెంచింది. అందులో కొన్ని ఈపాటికే వివిధ రాష్ట్రాలలో అమలులోకి వచ్చాయి. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశానికి ఎగబాకుతున్నాయి. ఇన్సూరెన్స్ ప్రీమియంలు భారీగా పెరిగాయి. రవాణా రంగం సంక్షోభంలోకి నెట్టబడింది. కరోనా మహమ్మారి ఈ సంక్షోభాన్ని మరింత పెంచింది. ఖర్చులు విపరీతంగా పెరిగాయి. వాహనాలు కొనడానికి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల నుండి తీసుకున్న అప్పులకు నెలవారీ కిస్తీలు కూడా కట్టడం కష్టమైంది. కుటుంబాలు గడవడం దుర్భరమైంది. ఈ స్థితిలో ఫైనాన్స్ కంపెనీల వేధింపులు, కుటుంబ ఇబ్బందులు భరించలేక కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. వీటన్నిటికీ కారణం కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలే.

దేశంలోని ఆర్టీసీ లన్ని సంక్షోభంలోకి నెట్ బడ్డాయి. కార్మికులు బలి పశువులు చేపడుతున్నారు. వేతనాలు సకాలంలో చెల్లించడం లేదు. రిటైర్ అవుతున్న కార్మికులకు చెల్లించాల్సిన మొత్తాలను సంవత్సరాల తరబడి చెల్లించడం లేదు. పని భారాలు, వేధింపులు నిత్య కృత్యం అవుతున్నాయి. చట్టాల్లో కార్మికులకు ఉన్నటువంటి కనీస ప్రయోజనాలు కూడా నిర్వీర్యం చేస్తూ కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా తెచ్చి యజమానులకు ఊడిగం చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలను ఒకదాని తర్వాత ఒకటి ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిర్వీర్యం చేస్తున్నది. తాజాగా లక్షల కోట్ల విలువ

చేసే ప్రజా ఆస్తులను కొద్దిమంది స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు హస్తగతం చేయడానికి నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ అనే పథకాన్ని తెచ్చింది.

వెరసి ఇవన్నీ ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల మీద పెను భారాలకు, ప్రమాదాలకు దారితీస్తాయి. మొత్తం దేశం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుంది.

ఈ స్థితిలో లో ఏ రంగానికి ఆ రంగం ఒంటరిగా పోరాడి విజయం సాధించడం కష్టతరం. ప్రభుత్వ విధానాలను ఓడించ కుండా ఏ సంస్థను కాపాడుకోవడం సాధ్యం కాదు.  ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమైక్య ఉధ్యామంలో భాగంగానే సెప్టెంబర్ 27న భారత్ బంద్ జరుగుతున్నది. ఈ బందులో పాల్గొని జయప్రదం చేయడం ద్వారా ప్రభుత్వానికి ఒక హెచ్చరిక జారీ చేయాలి. ప్రభుత్వ రంగాన్ని, వ్యవసాయ, రవాణా రంగాలను అమ్మడాన్ని, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేయడాన్ని అంగీకరించబోమని ముక్తకంఠంతో ప్రభుత్వానికి తెలియజేయాలి. ఇదే నేడు మన ముందున్న ఏకైక పరిష్కార మార్గం.

కలసి ఉంటే కలదు సుఖం -

చీలిపోతే కూలిపోతాం!

ఐక్యత మన బలం - పోరాటం మన ఆయుధం!

సెప్టెంబర్ 27 భారత్ బంద్ ను జయప్రదం చేయండి!

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్